క్లుప్తంగా

నూతన విభాగాధిపతికి అభినందనలు



చిట్టిబాబును సత్కరిస్తున్న స్టీల్‌క్లబ్ ప్రతినిధులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యుటిలిటీస్ విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి. చిట్టిబాబును మంగళవారం స్టీల్ క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యుల మానసిక ఉల్లాసం కోసం చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. క్లబ్ అభివృద్ధికి యాజమాన్యం తరఫున సహకరించాలని కోరారు. క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్టీల్‌క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉక్కు అడ్మిన్ వద్ద ధర్నా

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉక్కు అడ్మిన్ బిల్డింగ్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సమ్మెకు ప్రత్యామ్నాయంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఉదయం ఉక్కు అడ్మిన్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. అదే విధంగా కార్మికులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కానున్నారు.

అందరి సంక్షేమమే లక్ష్యం

అగనంపూడి: ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులకు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 85వ వార్డు దిబ్బపాలెంలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌లో భూములు కోల్పోయిన ప్రతీ ఆర్ కార్డుదారునికి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్, కర్రి దోసేంద్ర తదితరులు పాల్గొన్నారు.


రామాలయ నిర్మాణానికి విరాళం



రామాలయ నిర్మాణానికి విరాళంఅందిస్తున్న వ్యాపారులు రాము, నూకరాజు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలో రామాలయం పునర్నిర్మాణానికి కూరగాయల, పండ్ల వ్యాపారులు గంతకోరు రాము, నూకరాజులు రూ.31,516 ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు మంగళవారం అందించారు. కార్యక్రమంలో విందుల నారాయణరావు, కొలిపాక అప్పారావు, కమిటీ ప్రతినిధులు విందుల చిరురాజు, అమరపిని గోవింద్, శంకర్, సన్ని, కరుణాకర్, లక్ష్మణ్, సతీష్ పాల్గొన్నారు.

బీహెచ్ఈఎల్ ఉద్యోగికి అంబేడ్కర్ సేవాశ్రీ పురస్కారం



జయప్రకాష్‌ను సత్కరిస్తున్న బీహెచ్ఈఎల్ అధికారులు, నాయకులు

గాజువాక: బీహెచ్ఈఎల్ (హెచ్‌పీవీపీ) ఉద్యోగి సుగురు జయప్రకాష్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వరల్డ్ దళిత ఆర్గనైజేషన్ ప్రతినిధులు అంబేడ్కర్ సేవాశ్రీ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్‌లో మంగళవారం సంస్థ అధికారులు, యూనియన్ నాయకులు జయప్రకాష్‌ను అభినందించి సత్కరించారు. ఏజీఎం (హెచ్ఆర్) ఎస్.లీలా, డీజీఎం (హెచ్ఆర్) జి.చంద్రశేఖర్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు, సుభాకర్ సాహు, బొండా బాబూరావు, పీవీఎస్ రాజు పాల్గొన్నారు.

అధ్యాపకులకు అభినందన

అగనంపూడి: మెరుగైన విద్యాబోధనతో విద్యార్థులు, యాజమాన్యం మన్ననలు పొందిన విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు గండి నేతాజీ, బి.శశికాంత్ ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకోవడం గర్వంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుంధతి అన్నారు. కాపుజగ్గరాజుపేటలోని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన గండి నేతాజీకి ఆక్టివ్ లోకల్ చాప్టర్ అవార్డు అలాగే శశికాంత్ డేటా సైన్స్‌లో డిసిప్లెన్డ్ స్టార్, మోటివేటర్ లెర్నర్ అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు.

చెరగని జ్ఞాపకం రాజన్న..

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆయన అభిమానులు ఆత్మీయ నివాళులర్పించారు. ఆయన జయంతిని మంగళవారం వాడవాడలా పండగలా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి మనసారా నివాళులర్పించారు. ఆయన పాలనను గుర్తు చేసుకున్నారు. మహానేత ఆశయాలను వైఎస్సార్‌సీపీ ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తారని నేతలు చెప్పారు. సేవా కార్యక్రమాలు చేపట్టారు.

వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త దేవన్‌రెడ్డి
వాడవాడలా ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు



పాతగాజువాక జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న దేవన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తిరెడ్డి, చింతలపూడి



వెంకన్నపాలెంలో చీరలు పంపిణీ చేస్తున్న దేవన్‌రెడ్డి, ధర్మాల శ్రీనివాసరావు



కాకతీయ ఆర్చ్ వద్ద మొక్కలు పంపిణీ చేస్తున్న మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను తదితరులు



మిందిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితరులు



నమ్మిదొడ్డి జంక్షన్‌లో చీరలు పంపిణీ చేస్తున్న అన్నంరెడ్డి అజయ్‌రాజ్



కూర్మన్నపాలెంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీఎమ్మెల్యే చింతలపూడి, రాము

గాజువాక: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతిని వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాతగాజువాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, నాయకులు పల్లా చినతల్లి, మంత్రి శంకరనారాయణ, ఎస్.ఎం.డి.గౌస్, భూపతిరాజు శ్రీనివాసరాజు, పల్లా సురేష్, కొయ్య భారతి, జీలకర్ర నాగేంద్ర, గొందేశి వెంకటరమణారెడ్డి, కటికల కల్పన, ఇల్లపు రాము, పల్లా పెంటారావు, పూడి శాంతి, దామోదర్, తిప్పల స్వాతి, దుర్గమ్మ పాల్గొన్నారు.

● గాజువాక మెయిన్ రోడ్‌లోని బీసీ రోడ్ కూడలిలో వైఎస్ విగ్రహానికి పార్టీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.డి.గౌస్, పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, గూన శ్రీనివాసరావు, కుప్పిలి సత్యనారాయణ, జగదీష్‌రెడ్డి, ఉరుకూటి అప్పారావు పాల్గొన్నారు.

● 68వ వార్డు మిందిలో వైఎస్ విగ్రహానికి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్టీ నాయకులు గుడివాడ అప్పల రామ్మూర్తి, గుడివాడ లతీష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సంగ్రాన నూకరాజు, నేలపాటి సత్యవతి, శ్యాంబాబు, గొంతిన శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, గుర్రం త్రినాథ్, పాలూరు రాజు, రొక్కం వెంకటరావు, పోలవరపు శ్రీహరి, వాకపల్లి శేఖర్, శాంతి కుమారి, శశిభూషణ్ పాల్గొన్నారు.

● 69వ వార్డులో వైఎస్ చిత్ర పటానికి పార్టీ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు (సన్నీ) పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాకి అప్పలరెడ్డి, అంగ బాబూరావు, వాకాడ శ్రీనివాసరెడ్డి, సాలాపు వెంకట్రావు, తమడాల కృష్ణంరాజు, మల్ల కుమార్, పెట్ల అప్పారావు, పెట్ల రవి, కొత్తలంక సన్యాసిరావు, నంది శివకుమార్, బోగాది అప్పారావు, ఆకుల అప్పారావు, సంగ్రాన వెంకటరావు, నారిపిల్లి బంగారయ్య, పాతిని బాలకృష్ణ, గోపిశెట్టి పరమేష్, విరోతి చిన్నారావు, అక్కిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



87వవార్డులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కోమటి శ్రీనివాసరావు

పెదగంట్యాడ: అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేసిన ఏకైక నాయకుడు, పేదల పెన్నిధి.. రైతు బాంధవుడు.. అపర భగీరథుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేమని వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. పెదగంట్యాడ జంక్షన్‌లో 75వ అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి దేవన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్‌కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జీవీ రమణ, చినిపిల్లి వెంకటఅప్పారావు, సంపంగి ఈశ్వరరావు, పితాని అన్నవరం పాల్గొన్నారు.

■ జీవీఎంసీ 65వ వార్డు అధ్యక్షుడు మద్దాల అప్పారావు ఆధ్వర్యంలో కాకతీయ జంక్షన్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వచ్చిన ప్రతి వ్యక్తికి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ధర్మాల శ్రీనివాసరావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, రఘు, సతీష్ పాల్గొన్నారు.

■ 76వ వార్డు అధ్యక్షుడు మంత్రి శంకరనారాయణ ఆధ్వర్యంలో నడుపూరు గాంధీ పార్కు ఆవరణలో వైఎస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు బలగా రామారావు, తాటికొండ అచ్యుత్, కాకినాడ పెంటారావు, అనపర్తి రమణ,తలారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

■ 77వ వార్డు పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మద్ది శ్రీనివాసరావు, బట్టు పైడిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నంరెడ్డి అజయ్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వార్డు నాయకులు ఎంపీ రెడ్డి, అప్పలరెడ్డి, మద్ది అప్పారావు,బాబురావు, ఎండీ వలీ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో..



ఉక్కునగరంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో నాయకులు



స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దేవన్‌రెడ్డి, నాయకులు

ఉక్కునగరం: స్టీల్ ప్లాంట్ వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో సెక్టార్–5లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త దేవన్‌రెడ్డి హాజరై మహానేత చిత్రపటానికి నివాళులర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 78వ వార్డు అధ్యక్షుడు రావాడ శివ, నాయకులు మంత్రి రాజశేఖర్, వై. వరలక్ష్మి, అమ్మాజీ, ఎన్. రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

■ ఉక్కునగరంలో వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి వై. వరలక్ష్మి నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.పుల్లారావు, ఎన్. అనీల్‌కుమార్, కె. సుబ్బారావు, అప్పలనాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు..

■ స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో సెంట్రల్ స్టోర్స్ యూనియన్ పాయింట్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పరదేశి, పిట్టారెడ్డి, బి. శశిభూషణరావు, కె. అప్పారావు, జి.పి.ఆర్. రెడ్డి, ఎం. పెంటారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నడుపూరు గాంధీపార్కులో రాజన్న జయంతి వేడుకలు

■ వినాయకనగర్‌లో పార్టీ నాయకుడు రంభ నారాయణమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాత సంక్షేమ సంఘం అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మి, అండిబోయిన అప్పారావు, డేవిడ్, నాయుడు పాల్గొన్నారు.

■ వైఎస్సార్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెం కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇల్లపురాము, పి.వేణుబాబు, దుగ్గపుదానప్పలు, సీతారామరాజు, గోవిందరాజులు, నాగేశ్వరావు, బుల్లెట్ రమణ, రెడ్డి, రామలక్ష్మి శ్రీను పాల్గొన్నారు.

■ 87వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కోమటి శ్రీనివాసరావు వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు టి.అప్పారావు, మోదినాయుడు, అప్పలనాయుడు, సూరిబాబు, రామలక్ష్మి పాల్గొన్నారు.



69వ వార్డులో కేక్ కట్‌చేస్తున్న బోగాది సన్ని

■ కూర్మన్నపాలెం కూడలిలో వైఎస్ విగ్రహానికి 87వ వార్డు నాయకుడు బి.గోవింద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ జీవీఎంసీ 86వ వార్డు రాజీవ్‌నగర్ కూడలిలో మహానేత విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చేగొండి శ్రీనివాసరావు, పరశురాముడు, చిట్టిదేముడు, మాటూరిశ్రీనివాసరావు, భూపతిరాజు శ్రీనివాసరాజు, రమణారెడ్డి పాల్గొన్నారు.

పేదల పెన్నిధికి ఆత్మీయ నివాళి

అగనంపూడి: అగనంపూడి కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి 85వ వార్డు అధ్యక్షుడు గున్నంటి పూర్ణానందశర్మ (పూర్ణ), 79వ వార్డు అధ్యక్షుడు అప్పికొండ మహాలక్ష్మినాయుడు పూలమాల వేసినివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు యలమంచిలి అప్పారావు, నక్కా రమణబాబు, గుర్రం శ్రీను, ఇల్లపు వాసు, మామిడి శ్రీను, దాసరి సత్యవేణి, బలిరెడ్డి శ్రీను, మామిడి సోమునాయుడు, సేనాపతి నరసింగరావు పాల్గొన్నారు.

■ 88వ వార్డు దువ్వాడ సెక్టార్–1 కూడలిలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి వార్డు ఇన్‌చార్జి గంధ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దాడి నూకరాజు, నాయకులు సర్వసిద్ధి బొరయ్యనాయుడు, మాజీ ఎంపీటీసీ సర్వసిద్ధి తాతారావు, చట్టి తాతారావు, పాల్గొన్నారు.

■ జీవీఎంసీ 88వ వార్డు అజనగిరి, గంగవరం, మంగళపాలెంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వార్డు అధ్యక్షుడు దాడి నూకరాజు, వార్డు ఇన్‌చార్జి గంధ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు, ఐటీ వింగ్ అధ్యక్షుడు చొప్పా అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● 70వ వార్డు డ్రైవర్స్ కాలనీలో వైఎస్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం బర్త్‌డే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొణతాల రాము, పాల్గాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, బాబులునాయుడు, కేఎస్ నాయుడు, ఐఎస్ఎన్ రాజు, చట్టి అప్పలరాజు పాల్గొన్నారు.



రాజీవ్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న 86వ వార్డు నాయకులు



అగనంపూడి కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న 85వ వార్డు అధ్యక్షుడు పూర్ణ



దువ్వాడ సెక్టార్-1లో నివాళులర్పిస్తున్న కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా



66వ వార్డులో కేక్ కట్ చేస్తున్న దేవన్‌రెడ్డి



70వ వార్డులో కేక్ కట్ చేస్తున్న ఉరుకూటి అప్పారావు



వెదుళ్లనరవలో కేక్ కట్ చేసి నివాళులర్పిస్తున్న వార్డు అధ్యక్షుడు దాడి నూకరాజు తదితరులు

కూటమి వైఫల్యాలను ఎండగడదాం

వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త దేవన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తిప్పల దేవన్‌రెడ్డి

పెదగంట్యాడ: ఎన్నికలకు ముందుకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విఫలమయ్యారని వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ అంటూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. జీవీఎంసీ 64వ వార్డు వెంకన్నపాలెంలో మంగళవారం వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ హామీలను తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డుకోవాలని, ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చేసిన మోసాలను వివరించాలని పిలుపునిచ్చారు. అనంతరం బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ పేరుతో రూపొందించిన క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో గొందేశి వెంకటరమణారెడ్డి, వెంకట అప్పారావు, సంపంగి ఈశ్వరరావు, పితాని అన్నవరం, అమ్మోరు, ఆది, జీలకర్ర నాగేంద్ర, నక్క రమణ, కోరాడ సన్యాసిరావు, పులి సోమారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కరాటేలో సుమన్ అరుదైన ఘనత



సుమన్‌కు సర్టిఫికెట్లను అందిస్తున్న నిర్వాహకులు

గాజువాక: గాజువాకకు చెందిన సీనియర్ కరాటే కోచ్, నేషనల్ రిఫరీ కోరాడ సుమన్ కరాటే విద్యలో అరుదైన ఘనత దక్కించుకున్నారు. ఏసియన్ కరాటే ఫెడరేషన్ కమిటీ విభాగంలో డిప్లమా, కాటా విభాగంలో న్యాయనిర్ణేతగా డిప్లమాలు పొందాడు. శ్రీలంకలోని కొలంబోలో ఈనెల 2 నుంచి 6వ తేదీ వరకు సౌత్ ఏసియన్ కరాటే డు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ క్యాడెట్, జూనియర్, అండర్ 21, సీనియర్ సౌత్ ఏసియా కరాటే ఛాంపియన్‌షిప్ 1వ అండర్ 14 సౌత్ ఏసియా కరాటే కప్, ఏకేఎఫ్ రిఫరీ అండ్ కోర్స్ ఎగ్జామినేషన్స్ పోటీల్లో సుమన్ అర్హత సాధించి సర్టిఫికెట్ పొందారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విశాఖకు చెందిన సుమన్ ఒక్కరే అర్హత సాధించారు. ఆయన్ను పలు క్రీడా సంఘాలు, కరాటే కోచ్‌లు, క్రీడాకారులు అభినందించారు.

నేటి సమ్మెను విజయవంతం చేయండి

గాజువాక: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బీహెచ్ఈఎల్ సీఐటీయూ నాయకులు మంగళవారం ప్రచారం చేశారు. సంస్థ మెయిన్ గేటువద్ద నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ నాయకుడు జీటీపీ ప్రకాష్ మాట్లాడుతూ కార్మిక హక్కులు, ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.జగన్నాథరావు, సీతనాయుడు, వారాడ ఆనందరావు పాల్గొన్నారు.

డెంగ్యూ పై అవగాహన ర్యాలీ



ర్యాలీలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రదీప్ ప్రసాద్ రాజా

పెదగంట్యాడ: జాతీయ డెంగ్యూ మాసోత్సవాన్ని పురస్కరించుకుని దేవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ప్రసాద్‌రాజా ఆధ్వర్యంలో మంగళవారం డెంగ్యూ, మలేరియాపై దేవాడ తదితర గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. అలాగే ఇళ్లలో కూడా ప్రతి వారం డ్రై డే పాటించాలని సూచించారు. ఎవరికైనా చలి జ్వరం వస్తే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో ఎం.శ్రీనివాసరావు, పీహెచ్ఎన్ అన్నపూర్ణ, ఎంపీహెచ్ఎస్ బంకురు గోపాలం, సునీత, వెంకటలక్ష్మి, రెడ్డి రమణమ్మ, బొడ్డు విజయభాను, దేవి, పర్వీన్ బేగం, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

విమల విద్యాలయాన్ని ప్రారంభించాలని ధర్నా



విమల విద్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, తల్లిదండ్రులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లోని విశాఖ విమల విద్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి. రాము డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా నేటికీ పాఠశాలను ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ఈ అంశంపై ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ జోక్యం చేసుకోవాలన్నారు. ఉక్కు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి విమల విద్యాలయం తెరిపించడం ద్వారా పేద, బడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ్ గుణశంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.